# దళిత కార్మికుడి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

**మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత**



**భద్రాచలం, అక్టోబర్28(కెరటం ప్రతినిధి)**

దళిత కార్మికుడి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత అన్నారు. స్థానిక ఆదర్శనగర్ కాలనీ నందు మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశ ఉద్దేశించి మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాట్లాడుతూ.. అరెస్టులు లేని అట్రాసిటీలు ఎందుకని, కేసుల గ్రావిటీల పేరుతో అరెస్టులే లేకుండా రాజకీయ ప్రాబల్యం మధ్యవర్తుల ప్రమేయంతో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నిర్వీర్యం చేస్తున్నారని, 41 సిఆర్‌పిసి కింద నోటీసులు ఇచ్చి స్టేషన్ బెయిల్‌తో కేసులను నీరు కారుస్తున్నారని, తమ చర్యలతో రాజ్యాంగబద్ధమైన చట్టాన్ని సైతం అవహేళన చేస్తున్నారని అన్నారు. భద్రాచల పట్టణంలో గత 12 ఏళ్లుగా తెలంగాణ టూరిజం హరిత హోటల్‌లో పనిచేస్తున్న ఇసంపల్లి నరసింహారావు అగ్రవర్ణ కులానికి చెందిన బ్రాహ్మణ మహిళ మేనేజర్ తన కుల అహంకారంతో మానసిక ఒత్తిళ్లకు గురిచేసి, అతని మృతికి ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమైందని ఆరోపించారు. చట్టాన్ని పకడ్బందీగా అమలు అమలు పరచాల్సిన పోలీస్ యంత్రాంగం, అధికారులే కేసుల పట్ల అలసత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం వలన బాధితులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. దళిత కార్మికుడి మృతికి ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమని తెలిసినా కూడా పోలీసులు ఇప్పటివరకు అగ్రవర్ణ మేనేజర్‌పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానం కలిగిస్తుందని అన్నారు. అగ్రవర్ణ మేనేజర్ దళిత కార్మికుడి మృతిని తప్పు దోవ పట్టించేందుకు తనకు అనుకూలమైనటువంటి వ్యక్తులతో తప్పుడు ప్రకటనలు చేయిస్తూ దళిత కార్మికుడి మృతికి యాజమాన్యానికి సంబంధం లేదని తప్పుడు ప్రకటనలు చేయిస్తూ కేసుని తప్పుదోవ పట్టిస్తుందని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా దళిత కార్మికుడైన నర్సింహారావు మృతికి ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమైన అగ్రవర్ణ బ్రాహ్మణ మహిళపై చట్టపరమైన చర్యలు తీసుకొని తక్షణమే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల పట్ల వృక్ష చూపిస్తూ మానసిక వేదన గురిచేసి ఆర్థికంగా నష్టపరిచిన అగ్రవర్ణ మహిళ మేనేజర్ విధుల నుంచి తొలగించి దళిత కార్మికులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహాజన మహిళా సమైక్య ఆధ్వర్యంలో అన్ని ప్రజా సంఘాలు కలుపుకొని భారీ ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొచ్చర్ల కుమారి, జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, పట్టణ కన్వీనర్ ఎస్కే సల్మా, తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి పొంగులేటికి వినుత్న రీతిలో

# శుభాకాంక్షలు తెలిపిన అభిమాని

**కొత్తగూడెం, అక్టోబర్28(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ ఉద్యమకారుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమాని బత్తిని రాజశేఖర్ సోమవారం మంత్రి పొంగులేటికి వినూత్న రీతిలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థినులతో హ్యాపీ బర్త్ డే పొంగులేటి శీనన్న అంటూ వందలాదిమంది విద్యార్థులను కూర్చోబెట్టి ఆకర్షించేలా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటి పై ఉన్న తన అభిమానాన్ని ఈ రకంగా చాటుకున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతగా పొంగులేటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ఆయన చెప్పారు. స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఎంతోమంది పేద కుటుంబాలను పొంగులేటి ఆదుకున్నారని అన్నారు.

వారిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడలో ముమ్మందుకు యువత సాగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సహకరించిన గురుకుల విద్యార్థినులకు సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగరపు అజయ్ కుమార్, మొగరం శివ, ఎస్కే పాషా, సందీప్ కుమార్ ముఖ్యులు పాల్గొన్నారు.




## సేఫ్టీ స్కిల్స్‌పై అవగాహన

**కొత్తగూడెం, అక్టోబర్28(కెరటం ప్రతినిధి)**

లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బొల్లోరిగూడెం గిరిజన ఆశ్రమ హైస్కూల్లో బాలికలకు సేఫ్టీ స్కిల్స్‌పై అవగాహన కల్పించడం జరిగింది. లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సీఈఓ కౌముది నాగరాజ్ ముఖ్య ఉద్దేశ్యం పిల్లలపై జరిగే లైంగిక వేదింపులు పట్ల పిల్లలలో అవగాహన కల్పిస్తూ, పిల్లలు లైంగిక వేదింపులకు గురి అవ్వకుండా జాగ్రత్తలు తీసుకో వలసిన అవసరం ఎంతో ఉందని ఈ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలి పారు. లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ తరపున మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ బొల్లోరి గూడెం గిరిజన ఆశ్రమ హైస్కూల్‌లో సేఫ్టీ స్కిల్స్ పైన ఒక సెషన్ తీసుకోవడం జరిగింది. పిల్లలలో ధైర్యాన్ని పెంచడానికి, భవిష్యత్తులో ముందుకు వెళ్ళడానికి ఇలాంటి సెషన్లు చాలా ఉపయోగపడతాయని వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## పోలీసులకు సత్కారం

**హైదరాబాద్, అక్టోబర్ 2024:**

పోలీస్ అమర వీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపేందుకు హైదరాబాద్‌లోని మంథన్ స్కూల్ విద్యార్థులు కొల్లూరు పోలీస్ స్టేషన్, ఆర్‌సీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లను సందర్శించారు. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలకు చెందిన స్టూడెంట్ కౌన్సిల్ సభ్యులు పోలీసుల సేవలను గౌరవిస్తూ చేతితో తయారు చేసిన గ్రీటింగ్ కార్డులు, బహుమతులు అందజేశారు. పోలీసు విభాగం పనితీరుపై విద్యార్థులకు అవగాహన పెంచడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా విద్యార్థులు తయారు చేసిన కార్డులు, పోస్టర్లు ఇచ్చారు. పోలీస్ సిబ్బంది సాహసాన్ని, కృషిని కొనియాడారు.

విద్యార్థులు కార్డులతో పాటు మొక్కలు, గిఫ్టులు కూడా పోలీసులకు అందజేశారు. కోల్లూరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్ఓ) కే రవీందర్, సబ్ ఇన్‌స్పెక్టర్ సురేష్ ను విద్యార్థులు ఘనంగా సత్కరించారు. కోల్లూరు, ఆర్సీ పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో శాంతి, భద్రతలను కాపాడటంలో పోలీసు విభాగం ఎలా పని చేస్తుందో వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జిత్ సింగ్ మాట్లాడుతూ పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పోలీసు స్టేషన్ను సందర్శించడం ముదావహమన్నారు. పోలీసు స్టేషన్లను సందర్శించిన విద్యార్థులకు మంచి అనుభవం లభించిందన్నారు. సమాజంలో బాధ్యతా యుత పౌరులుగా ఉండటంలోనూ, విలువలను మరింత స్పష్టంగా అర్థం చేసుకోవడంలోనూ సహాయపడిందని తెలిపారు.

## దేశ ఆర్థికాభివృద్ధిలో కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ కీలకం

**హైదరాబాద్, అక్టోబర్ 2024:**

దేశ ఆర్థిక అభివృద్ధిలో కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ కీలక పాత్ర పోషిస్తుందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బిభూతి భూషన్ నాయక్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ (సీఎంఏ) పాత్రపై హిమాయత్‌నగర్ సీఎంఏ భవన్‌లో ఈరోజు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాస్ట్ మేనేజ్‌మెంట్, ఆడిటింగ్, ఫైనాన్షియల్ కన్సల్టెన్సీలో అవసరమైన నైపుణ్యాన్ని అందించడం, కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ నిపుణుల వృద్ధిని పెంపొందించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడే సుదీర్ఘ చరిత్ర ఈ సంస్థకు ఉందన్నారు. కాస్ట్, మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ పాత్ర పూర్తిగా మారిపోయిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వంలోనూ, పరిశ్రమలలోనూ, కార్పొరేట్ ప్రపంచంలోనూ సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఫ్యాక్టరీల్లో అకౌంటెంట్లుగా ప్రారంభమైన ఈ పాత్ర బోర్డు గదుల్లో మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ గా ఎదుగుతున్నారని చెప్పారు. పన్నులు, కార్పొరేట్ చట్టాలు, మధ్యవర్తిత్వం, దివాలా, వాల్యుయేషన్, సోషల్ ఆడిటింగ్, స్వతంత్ర డైరెక్టర్‌షిప్, బ్యాంకింగ్, భీమా తదితర రంగాలలో పని చేస్తున్నందున అనేక మైలురాళ్ళు కూడా ఉన్నాయన్నారు.